
# మట్టిగోడలు

పాలగిరి రామచంద్రరాజు



దేవళం అరుగుమీద బీడీ తాగుతూ కూర్చొని వున్నాడు పెద్దిరెడ్డి. ఎదురుగా చేతులు వొళ్లో పెట్టుకొని క్రింద కూర్చొని వున్నారు నలుగురు వ్యక్తులు. దూరంగా కొండల మధ్యలో క్రుంగి పోతున్నాడు సూర్యుడు.

మేత కెళ్ళిన ఆవులు లేగని పిలిచి తిరిగి వస్తున్నాయ్.

'రోయ్! సిద్దిగా' కేకేశాడు పెద్దిరెడ్డి.

ముద్దరేసి పిటీషన్లు మీద పిటీషన్లు పెట్టాం కదా! బడి పెట్టాలని. ఏందైంది. లెక్కలోకి లేకుండా పోతిం కదా. ఈ సాలందుకే ఊళ్లోకి ... మహాల్లో' ఉత్సాహంగా చెప్పుతున్నారు ఊళ్ళోవాళ్ళు.

పెద్దిరెడ్డి నలుగుర్నీ సమావేశ పరిచాడు.

తాను ఎంత కష్టపడ్డాడో, ఎవరెవరి కాళ్ళు పట్టుకొని స్కూలు తెప్పించాడో వర్ణించాడు.

తన బాధ్యత తీరిపోయిందన్నాడు.

ఇక స్కూల్ని కాపాడుకొనే బాధ్యత మీదే నన్నాడు.

అందరూ పూనుకొని స్కూల్కి కొట్టం వొకటి వేయాలన్నాడు.

కొట్టానికి కావాల్సిన కొయ్యలూ, వాసాలూ చేరవేసే బాధ్యత వెదిడివారి కొప్పగించారు.

'ఏవేందో లెక్క. రేప్పొద్దుకూ వేయాల కొందరు. ఇప్పుడిగ్గీ ఓ ఐదు మైళ్ళు అడవుల్లోపడి నడిచి వెళ్లాలన్నారు.

ఫర్వాలేదన్నాడు.

మారుమూల గ్రామం అంటే ఎంతో ప్రశాంతంగా వుంటుదన్నాడు. ఈపట్నాల్లో మచ్చుకైనా దొరకని శాంతి, తృప్తి దొరుకుతాయన్నాడు.

అసలు ఉద్యోగమిచ్చింది అంతేచాలు, నరకంలో వేసినా ఆనందంగా వెళ్లగలనను కున్నాడు.

ఆమరునాడే ఆ గ్రామంలో రెక్కలు కట్టుకొని వాలాడు.

'పిల్లోండ్లకు చదువు చెప్పే అయ్యగారాయనే' చెప్పుకొంటున్నారు ఆడంగులు.

ఆవుల్ని తోలుకొస్తూ వెనక 'హేయ్ హేయ్ ! ఊ...ఎందిన్నా చాల్దెంటే దొంగ్గొడ్డుకి' అంటూ ఇంటి పక్కగా నున్న చిక్కుడు తీగను తింటున్న రెడ్డిగారి పుల్లావును తరలిస్తున్నాడు సిద్ధిగాడు.

'ఏంది సామీ!?' అంటూ వచ్చాడు తల కున్న రుమాలు తీసి దులుపుకుంటూ.

'ఏందిరా ? మా కర్రావు ఇయాలైనా ఒచ్చిందా ?'

రెడ్డిగారి ఆవొకటి తిరిగి రాలేదు ఆముందు రోజు. అడివి కెళ్లిన అన్ని జీవాలూ తిరి గొచ్చాయి గాని ఆ ఆవు జాడలేదు.

'నక్కపోతు కొట్నట్టుంద్సామీ! ఇయా లంతా ఎతికా. ఎక్కడా పత్తానేదు' చేతులు మలుముకున్నాడు సిద్ధిగాడు.

'ధూ ... ... కొడకా ! ఏం ... గొడ్లు మేపుత్నా్రరా మీరు' అంటూ సిద్ధిగాడ్ని, వాడ్నికన్న వాడమ్మనీ నాయన్నీ అందర్నీ కలిపి బండ బూతులు తిట్టాడు

చేతిలోని బీడీని పారేసి 'ధూ' అని ఊశాడు

మెల్లగా జారుకున్నాడు సిద్ధిగాడు.

గొంతు సవరించు కున్నట్టు దగ్గాడు పెద్దిరెడ్డి.

'ఏందిరా...సుబ్బన్నా ! మళ్లీ ఎలక్షన్లు దంపడ్తాపుండయ్ ఊఁ... ...ఈ సారి కూడా మన ఊరి ఓట్లు వొక్కటీ పోకుండా మనవాళ్లకే ఎయ్యాల.. ఆ..'

'అది కాదబ్బో! 'నిరుపెలచ్చన్లప్పడే' మనూర్లో బడి పెట్టామంట్రి ఎలచ్చన్లు మల్లొస్తాండాయి గాని దాని ఊసెత్తావాండ్లు లేకుండా పో యికదా!'

పెద్దిరెడ్డేం మాట్లాల్లేదు

'అది నిజమేప్పా. ఊల్లో వాండ్ల ఏలి బడొస్తేకావ్లి ఎవ్వరికీ వోట్లేసిది లేదంటాం డారందరూ' మెల్లగా అన్నాడు(గురుమోళ్ల) నాగన్న.

'ఎవ్వరా ఆ అనే నాయాండ్లు ?' గుర్రు మన్నాడు పెద్దిరెడ్డి.

'మవ్వే నాయం సెప్పప్పా ? ... మా వోళ్లలో నాల్గు ముక్కల్చదిగినోడెవడూంట. మా తాత గుడ్డలుతికాడు మా నాయన అదే సేసినాడు. నేనూ ఆ పన్జేస్తుండా కదా. కనీసం నా కొడుక్కన్నా "నాలుగచ్చరముక్క" లొస్తే, వోడి రేక బాగుండేదన్నా సిన్న కొలువొస్తే సూడాల్నుంద్సామీ' భవిష్యత్తులోకి ఆశల్తో చూస్తున్నాడు చాకలి నాగులు.

రెడ్డి గట్టిగా దగ్గాడు.

'మీ లాంటోల్లకి సదువెందుకురా. మీరేం కలెక్టర్లు, మినిస్టర్లైపోయి దేశాన్నుద్ద రిస్తా ర్రా. మీ లాంటోళ్లంతా సదువుల కెగబడ పట్టి కదురా దేశం ఇలా వుంది' అంటూ దేశానికి పట్టిన దుర్గతిని గురించి వాపోయాడు. రెడ్డిగారి ఇద్దరి కొడుకులు తిరుపతిలో చదువుకొంటున్నారు. కనీసం సెలవులకైనా వాళ్లని ఊళ్లో అడుగు పెట్టనియ్యడు సాధ్యమైనంతవరకూ. కొడుకులు ఊళ్లో పిల్లల్తో కలిస్తే వాళ్లలాగే ఓగుపట్టి పోతారంటాడాయన. అందుకే సెలవుల్లో ఓ నెలరోజులు తనే కుటుంబంతో సహా వెళ్లి తిరుపతిలో గడుపుతాడు.

* * *

ఓ రోజు జీపువచ్చి ఆగింది ఆ వూళ్లో. అందులోంచి దిగారు బి. డి వో. గారు పరివారంతో. ఆ రాత్రికి నా లు గు కో ళ్లు తెగాయి పెద్దిరెడ్డి ఇంట్లో. మరునాటి ఉదయం తన పటాలంతో కదలి వెళ్లిపోయారు బి. డి వో. గారు

'గవర్నమెంటోల్లు ఇస్కూలు పెట్తాండా కంతా అడివిలో కెళ్లొచ్చెయ్యమేంది' అంటూ తేల్చేశాడు ఈడిగ శ్రీరాములు. కప్పు కప్పడానికి సొప్ప నేనింతిస్తానన్నాడు పెద్దిరెడ్డి. మేమింతిస్తామంటూ ముందుకొచ్చారు మరికొందరు.

గోడలక్కావల్సిన మన్ను, రాళ్లు వగైరా సమకూర్చే బాధ్యత దిగవవీది వారి కొప్పగించారు.

రేపే రాళ్లుతోలడం మొదలెడ్తానన్నాడు నూకల చంగయ్య. అందరూ సై అంటే సై అన్నారు.

పదిరోజుల్లో ఊరికి మొగదాల కొట్టం లేచింది

* * *

ఆ ఊరికి పంతులుగా వచ్చిన క్రిష్ణమూర్తి కది మొదటి పోస్టింగు. సెకండరీ గ్రేడు టీచరు ట్రైనింగు ప్యాసై ఓ ఐదు సంవత్సరాలు ఇంటి దగ్గరున్నాడు. తల్లి దండ్రుల దెప్పిపోతలు భరించాడు. స్నేహితుల సానుభూతిని పొందాడు

చదివిన చదువును కసిగా తిట్టుకున్నాడు.

ఉద్యోగమొచ్చిందని తెలియగానే గాలిలో తేలిపోతున్నట్టు, ప్రపంచాన్నంతా జయించినట్టు ఫీలయాడు ఆ ఊరు ఎక్కడో మారుమూల వి సి రే సి నట్టుందన్నారు అయ్యగారెక్కడుంటారన్న ప్రశ్న వచ్చింది.

పెద్దిరెడ్డి చిన్న సలహా ఇచ్చాడు.

ఆ రోజే స్కూలు కొట్టం పద్యగా తడికె వెలసింది

ఒక భాగంలో క్రిష్ణమూర్తి దిగాడు.

ఆసాయంత్రం ఇళ్లిల్లూ తిరిగాడు రజకుడు నాగులు వెంటరాగా.

పిల్లలందర్నీ స్కూలుకు పంపాలని అర్థించాడు. 'అగ్రారం సంత రేపేకదయ్యా పలకా పుత్తకాలవీ కొనిస్తా. మర్నాట్నించొస్తాడ్లే మా వోడు' అన్నాడు గురుమోళ్ల నాగన్న

'మడి దున్తాండామయ్యా. మా రెడ్డెన్నీ నాల్నినాలు పోం తర్వాత ఇస్కూలు కొస్తాడ్లే. అదేం మాయరోగమో గాని కుంచం వొంగి పన్జేస్తే నడుం పట్టేస్తాందికదబ్బో' వడుం మీద చేత్తో రాసుకుంటూ అన్నాడు పాపయ్య. పాపయ్యకేం రోగంలేదు. దిట్టంగా గుండ్రాయిలా వుంటాడు. నాల్గురూ కలు చే తి లో పడ్తే [ఈడిగ] శ్రీరాములింటికి రంచనుగా వెళ్తాడు. పీకదాకా తాగుతాడు.

వీల్నుబట్టీ ఏసడిజాముకాడోలేచి ఏమామిడి తోపుల్లోనో దూరతాడు. కావలివాళ్ల కళ్లలో

## ఆ వే ద న !

—వద్దిరాజు రామ్మోహనరావు

ఉల్లాన చీకట్లు
ఉర్విపై సిగపట్లు
భారతి హృదయాన
'భగ్గు' మను కుంపట్లు

ఊలూక వేషాలు
ఉత్తుత్తి రోషాలు

నేటి ప్రపంచాన
జరిగే తమాషాలు

ఏమాను యీజాతి?
ఎక్కడున్నది నీతి?
మని షత్తు పెరిగెనా ?
మత్తు మరి విరిగెనా ?

కారం కొట్టి మోసేస్ని మామిడి కాయల్తో ఇల్లు చేర్తాడు.

లేకపోతే ఎవరి మడిలోనో పడ్తాడు.

కొయ్యడాన్కి తయారుగా మన్న పంటను కానాల్సింత కోసుకొని దగ్గరున్న ఏ బండకో వెళ్లి కుప్ప కొట్టుకోని వడ్లసంచితో ఇల్లు చేర్తాడు.

వాట్నే తీసుకోని మబ్బుతోటే ఊరి పొలి మేరలు దాటేస్తాడు.

అంతే. ఆ వెళ్లినవాడు వాడికి రావాలని తోచినపుడు ఏ నెలకో, రెండెళ్లకో తిరిగొస్తాడు.

వాడిభార్య ఎంకటమ్మ నెత్తీనోరు బాదుకుంటుంది 'పీడి పొడెకట్టా. వీడ్ని నక్కపోతు కొట్ట. వీడు సత్తేకాని పీడరగదమ్మో' తిట్టి పొయ్యని రోజుండదు ఎనిమిదేళ్ల కొడుకును పట్టుకొని పున్న రెండుసుంటల మళ్లో నాల్గు వడ్లు చల్లిస్తుంది.

''హరిజనవాడ'' వాళ్లు వింతగా చూశారు క్రిష్ణమూర్తిని.

''మాకెందుకు సామీ సదువులు, నౌకిల్జె యాలా, ఊల్లేలాలా'' అంటూ మాట్లాడాడు హరిజన ఎంకడు.

క్రిష్ణమూర్తి నచ్చచెప్ప ప్రయత్నించాడు.

'మీలాంటి వెనుబడిన జాతుల కోసమై ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను, సదుపాయాల్ని కల్పించింది. ఎంతోమంది మీలాంటివారు పెద్దచదువులు చదివి గొప్ప ఉద్యోగాల్లో వున్నారు. ఇటువంటి అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాల'ని వివరించాడు.

నాలుగైదు దినాల్లోనే దాదాపు నలభై మంది దాకా వచ్చారు పిల్లలు.

చుట్టుప్రక్కల గ్రామాల్నించి కూడా రావడంచూసి చాలా సంబరపడ్డాడు క్రిష్ణమూర్తి.

ఓరోజు క్లాసులో బాగా వెనగ్గా మిగతా పిల్లల్తో కలవకుండా బిక్కుబిక్కు మంటూ కూర్చొనున్న నాలుగు కొత్త ముఖాల్నిచూసి ఆశ్చర్యపోయాడు.

'ఇలా ముందుకొచ్చి కూర్చోండి. ఎందుకలా మూలగాపోయి కూర్చున్నారు'

'వాళ్లు కదల్లేదు. అలా కళ్లప్పగించి క్రిష్ణమూర్తి వంక చూస్తున్నారు'

'వాళ్లు మాలోళ్లండి' ముందు వరసలో కూర్చున్న కుర్రాడొకడు గబుక్కున అన్నాడు.

అలా మార్చిమార్చి చూశాడు ముందు

# పట్టి గోడలు

వాళ్లనీ, వెనక వాళ్లనీ. కొన్ని క్షణాలు నిశ్శబ్దం ఆవరించింది. ''వాళ్లు హరిజనులు'' అని అంటూ క్రిష్ణమూర్తి మాష్టారు 'మీరులేచి ఇలారండి' అని ఆజ్ఞాపిస్తున్నట్టు అన్నాడు.

భీతావహులై అడుగులో అడుగు వేసుకుంటూ ఎదురుగా వచ్చి నిలబడ్డారు.

అక్కడ వెళ్ళి కూర్చోమ్మని వేలితో చూపించాడు.

భయం భయంగా వెళ్లి మిగతా పిల్లల మధ్యగా వెళ్లి కూర్చున్నారు.

ఆ మరుసటిరోజే ఊళ్లోవాళ్లతో చిన్న ఘర్షణపడ్డాడు క్రిష్ణమూర్తి.

'ఎంత సదుకుంటే మటుకూ ఈ అయ్యగారి కింత టెక్కా' కళ్లెగరేశాడు పెద్దిరెడ్డి.

'ఇలా సేడానికిల్లేదు. ఆళ్ల పిల్లోల్లు ఇడిగా కూసోల్సిందే' అన్నాడు. 'ల్యాకపోతే వోళ్లు బల్లోకి రానక్కల్లేదు' వంత పాడారు మరో నలుగురు.

క్రిష్ణమూర్తి నచ్చచెప్ప ప్రయత్నించాడు.

'ససేమిరా' అన్నారు. గుడ్డొచ్చి పిల్ల నెక్కిరిస్తుందా అన్నట్టు చూశారు.

ఓడిపోయాడు క్రిష్ణమూర్తి. ఇక మీదట తన కక్కరలేని విషయాల్లో జోక్యం చేసుకోకూడదని ప్రతిజ్ఞ చేసుకున్నాడు.

ఐనా తప్పలేదు.

పెద్దరెడ్డితో మళ్లీ తగవు తెచ్చుకోవాల్సి




ప్రొఫెసర్ మాక్స్ ముల్లర్ స్మారక తపాలాబిళ్ల (ఒక రూపాయి) ను జూలై 15వ తేదీన తంతి—తపాలా శాఖవారు విడుదల చేశారు.

వస్తుందని అసలు ఊహించలేదు క్రిష్ణమూర్తి.

రెడ్డిగారి అవుల్ని రాత్రిపూట స్కూల్లో కట్టెయ్యడం చూసి సహించలేక పోయాడు. ఆ మాటే ఖచ్చితంగా చెప్పాడు.

ఎర్రగా చూశాడు పెద్దిరెడ్డి.

'ఏందయ్యో. ఇంత చిన్నదాని కింత రాద్ధాంతం చేస్తావుండావ్. తెలియకుండా మా జీతగాడు కట్టేసినాడ్లే. చెప్తాన్లే వోడికి' అంటూ ఇంట్లోకి లేచి వెళ్లిపోయాడు.

* * *

ఎలక్షన్లొచ్చి వెళ్లిపోయాయ్.

ఊళ్లో వాళ్లందరూ ఓట్లేసి వచ్చారు.

కాలం దొర్లిపోతూంది. మూడు సంవత్సరాలు వెనక్కి జారుకున్నాయ్.

గడచిన కాలం పెద్ద మార్పేం తీసుకురాలేదు ఆ ఊరి వాళ్ల జీవితంలో.

పోతే ఇప్పుడు క్రిష్ణమూర్తి లేడు.

ఎక్కడో ఇంకో మారుమూల గ్రామానికి విసిరేశారు ప్రభుత్వం వారు.

అది పెద్దిరెడ్డి చేతి చలవే అంటారు అతనంటే కిట్టని వాళ్లు కొంతమంది.

తర్వాతొచ్చిన ఇద్దరు మాస్టార్లుకూడా రెండు, మూడు మాసాలపైన వుండ్లేదు.

ట్రాన్ఫరు చేయించుకొని వెళ్లిపోయారు.

ఇప్పుడున్న నారాయణకు మాత్రం ఆవూరి నీళ్లు బాగా పట్టాయి, ఊర్లో అడుగుపెట్టి కూడా సంవత్సరం దాటిపోతూంది.

స్కూలుకొచ్చే పిల్లలసంఖ్య కూడా బాగా దిగజారిపోయింది.

ఆ వచ్చే నలుగురూ కూడా ఒకో రోజు పూర్తిగా అంతర్ధానమై పోతుంటారు.

అసలు స్కూలు పెట్టింతర్వాత స్కూళ్ళ ఇన్‌స్పెక్టరెవరూ ఆవూరు ముఖం చూళ్ళేదు.

బస్సుదిగి నాలుగైదు మైళ్లుపడి నడవటమంటే ఎంతో కష్టంతో కూడుకొన్న పని మరి.

ఇప్పుడు పాపయ్యకూడా లేడు.

ఒకరోజు ఊరివెలుపలున్న అంకాలమ్మ గుడిలో పాపయ్య తల, మొండెం విడివిడిగా కన్పడ్డే ఊళ్లోవాళ్లందరూ ఆశ్చర్యంగా చెప్పుకున్నారు.

పాపయ్య పోయిం తరువాత మడి కోరు

కిచ్చేసింది ఎంకటమ్మ. చిన్న దోశెల వ్యాపారం పెట్టింది.

కొడుకు రెడ్డెన్నను క్రమం తప్పకుండా స్కూలుకు పంపిస్తాంది. 'ఈ అయ్యగారేం సదువు సెప్పడు. పొద్దుకూకులూ అయ్యగారెమ్మేమో పన్జెప్తుంది' బడి కెళ్లనని మొరాయిస్తుంటాడు వాడప్పుడప్పుడూ.

ఆవేళ అయ్యగారమ్మ కొట్టిందంటూ ఏడుస్తూ వచ్చిన కొడుకును సూసి అగ్గైపోయింది ఎంకటమ్మ.

కొడుకు రెక్కపట్టుకొని సరాసరి స్కూలు దగ్గరికి లాక్కెళ్లింది. రోలుముందుకూర్చొని ఏదో దంచుకుంటూన్న నారాయణమ్మతో 'ఏందే నీకు పోయేకాలం. నాబిడ్డను పట్టుకొని కొట్టావంట నీచేతులిరిగిపోను' అంటూ గొంతు పెంచింది.

'పోవే నువ్వెంత' అంటూ మాట్లాడింది నారాయణమ్మ.

'ఏమిటిదని'ని గద్దించి అడిగాడు అప్పుడే ఎక్కణ్ణించో వచ్చిన నారాయణ.

నీ పెళ్లాన్నడగవయ్యో. దీన్ని పెద్దరోగం ఎత్తుకపోనాని, నా బిడ్డను పట్టుకొని కొట్టుందా. సూడయ్యో బిడ్డ సెంపెట్లా కందిపోయిందో'

'హు' అంటూ మూతి తిప్పుకొని లోపలి కెళ్లిపోయింది నారాయణమ్మ.

'పారా పారా. ఈళ్లు సెప్పే సదువు సద్దూ వొద్దు ఈళ్ల ముదనష్టబ్బడీ వద్దు' లాక్కెళ్లింది కొడుకుని.

ఇంతకూ జరిగిందేమిటంటే

బిడ్డనెత్తుకొని ఆడించమందట నారాయణమ్మ.

వాడేమో పిల్లాడ్ని కిందదింపి సావాసగాళ్లతో బిళ్లంకోడి ఆటలో పడ్డాడు.

పిల్లాడు మట్టిలో దేకుతూ యథేచ్ఛగా మట్టి నోట్లో కుక్కోడం చూసిన నారాయణమ్మ రెడ్డెన్నను పట్టుకొని నాలుగు వడ్డించింది.

* * *

బయట ఎండలు మండిపోతున్నాయ్.

సంతకెళ్లే హడావిడిలోవున్నారుఊళ్లోవాళ్లు

స్కూల్లో నలుగురు పిల్లకాయలు గోళీ కాయలాడుకుంటున్నారు.

సూర్యుడు కొట్టం కప్పులోంచి బాహాటంగానే లోపలికి చూడ్డానికి ప్రయత్నిస్తున్నాడు.

'ఒరే ఏందిరా ఆగోల పుస్తకాల్తీసుకొని చదవండి' పక్కవాటాలోంచి కేకేసింది నారాయణమ్మ.

# మట్టిగోడలు

ఇంతలో బయట్నుంచి కేకేశాడు చాకలి నాగులు.

'అయ్యగారు లేడా నారాయణమ్మో'

'లేడన్నా' అంటూ బైటకొచ్చింది చేతులు కొంగుకి తుడుచుకుంటూ.

'ఇంస్పెట్టరంట. ఇస్కూలు తనికీ కొచ్చినాడంట' ఎదురుగా నిల్చొన్న ఇద్దరి వ్యక్తుల్ని చూపించాడు.

నోట మాటరాకుండా నిలబడిపోయింది నారాయణమ్మ.

క్షణంలో ఊరంతా పాకింది వార్త.

సంతకు పోయే వాళ్లంతా ఆగి బళ్లోకి తొంగి చూస్తున్నారు.

కుర్చీ ఒకటి తెచ్చేశాడు చాకలి నాగులు పెద్దిరెడ్డి ఇంట్లోంచి.

అందులో ఆసీనుడయ్యాడు జయరాం.

వెంట వచ్చిన ప్యూను మంచినీళ్లు తెచ్చిచ్చాడు గ్లాసుతో.

త్వరలో
కొత్త సీరియల్
'పుత్తడి బొమ్మ'

జయరాం ఈమధ్యే ట్రాన్సఫరై వచ్చాడు ఆ బ్లాక్ డెవలప్ మెంటు ఆఫీసుకి.

చార్జి తీసుకొన్న పదిరోజుల్లోనే ఎవరూ తలపెట్టని కార్యం తలపెట్టాడు. ఆ ఊరికి సర్‌ప్రైజు విజిట్ వేసుకున్నాడు.

'అయ్యగార్యాడికి పోయినాడు' అక్కడ చేరిన జనం ప్రశ్నించు కుంటున్నారు.

'అయ్యగార్ని దిగవ చెరువు కాడ చేపలు పట్టాంలే సూశా' నన్నాడు బాలగుండోళ్ల కిట్టడు.

ఇంతలో 'అద్గో ఆడొస్తున్నాడయ్యగారు' స్కూలు వెనగ్గానున్న దారి వైపు చూపించాడు నాగులు.

ఒక చేతిలో గాలపు సివ పట్టుకొని, ఇంకోచేతిలో బుట్టతో వడివడిగా వస్తున్నాడు నారాయణ.

మహా ఆనందంగా వున్నాడు.

ఎవడి మొగం చూశానో గాని ఇయ్యాళ చాలా చేపలు పడ్డాయనుకుంటూ బుట్టవైపు గర్వంగా చూసుకొన్నాడు.

ఒక్కసారిగా స్కూలు ముందు కూడిన గుంపుని చూసి అయోమయంలో పడిపోయాడు.

'ఏమైంది' ఆత్రుతగా అడిగాడు దగ్గర చేరిన వెంటనే.

'ఇస్కూల్లి ఇంస్పెట్టరొచ్చినాడయ్యో' లోపలికి చూపించాడు నాగులు.

అంతలోనే జయరాం లేచి బయట కొచ్చాడు.

బుట్ట, గాలపుసివ జారి క్రిందబడ్డాయ్ నారాయణ చేతుల్లోంచి.

ఎండలో పడొచ్చాడేమో కళ్లు బైర్లు కమ్మాయ్.

'హోయ్! హోయ్' అంటూ, బైటపడి ఎగిరెగిరి పడ్తున్న చేపల్ని పట్టుకోడంలో నిమగ్నమై వున్నారు పిల్లలు అమితోత్సాహంతో.

లోపలికి రమ్మని ఆహ్వానించాడు జయరాం.

తాగడానికి మంచి నీళ్లిప్పించాడు ప్యూనుచేత.

తర్వాత దాదాపు రెండు గంటలున్నాడు జయరాం.

పెద్దిరెడ్డి టిఫినుకు ఆహ్వానించినా టైంలేదంటూ వచ్చినదారినే వెళ్లిపోయాడు.

* * *

జయరాం, నారాయణ కల్సి ఏం మాట్లాడుకున్నారు? ఆ తర్వాత జయరామేం చేశాడు? నారాయణేం చేయగల్గాడు? మొదలగు ప్రశ్నలు సహజమేగాని వాటికి జవాబు మిగిలిన మట్టిగోడలు మాత్రమే! ఆ ఊళ్లో స్కూలెత్తేసి నారనగానే కొట్టంపై ఇంతో అంతో మిగిలున్న సొప్ప మాత్రం తీయించుకొని తన గొడ్ల కొట్టంపై కప్పించుకున్నాడు పెద్దిరెడ్డి.

కొయ్యలూగట్రా మేమేసిందే అంటూ తలావొకటి చేతపట్టుకు పోయారు ఎగవవీధి వాళ్లు.

దిగవవీధివాళ్లు మాత్రం తాంపెట్టిన మట్టిగోడల్ని నిరర్థకమైనవిగా ఎంచి వదిలేశారు.

ఎండకు ఎండి, వానకు తడిసి కూలిపోయి చితికిపోతూ వున్నాయ్ ఇప్పుడవి!!

ఐనా పిల్లలు అప్పుడప్పుడూ దొంగాటాడుకోవడానికి మాత్రం ఉపయోగపడ్తున్నాయ్...